జేఎన్‌టీయూహెచ్ తైక్వాండో జట్టు ఎంపిక

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 25: జేఎన్‌టీయూహెచ్ వర్సిటీ తైక్వాండో (పురుషుల)ఫైనల్ సెలెక్టెడ్ ప్లేయర్స్ లిస్ట్‌ను విడుదల చేశారు. నవంబర్ 6 నుంచి 9వ తేదీ వరకు అమృత్‌సర్‌లోని గురునానక్ యూనివర్సిటీలో జరిగే ఇంటర్ యూనివర్సిటీ తైక్వాండో ఛాంపియన్‌షిప్ పాల్గొనేందుకు గాను.. 11 ప్లేయర్స్‌తో కూడిన జేఎన్‌టీయూహెచ్ జట్టును వర్సిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ ఎన్.ఎస్.దిలీప్ విడుదల చేశారు. జట్టులో వడ్డె సాత్విక్, గొంతి సాయిచంద్, బి.భువన్‌కుమార్, ఎం.రేవంత్‌రెడ్డి, ఎం.సుచేతన్, ఎన్.పవన్, వివి.హృదయ్ కౌసిక్, సాయిభరత్ వర్మ, చౌదరి వినోద్, సి.చైతన్య, జి.ప్రణీత్ ఉన్నారు.

నేడు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

మాదాపూర్, అక్టోబర్ 25: విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు ఈ నెల 26వ తేదీన చందానగర్ సబ్ స్టేషన్ కార్యాలయంలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సిజీఆర్ఎఫ్ చైర్‌పర్సన్, టెక్నికల్ టీమ్ సభ్యులు, ఫైనాన్స్ సభ్యులు, కన్స్యూమర్ అఫైర్స్ సభ్యులు హాజరుకానున్నట్లు గచ్చిబౌలి విద్యుత్ శాఖ డీఈ పి.యాదగిరి తెలిపారు.విద్యుత్ సమస్యలు, విద్యుత్ బిల్లులు హెచ్చు తగ్గులు తదితర సమస్యల గురించి వినియోగదారులు ఫిర్యాదు చేసే అవకాశం ఉంటుంది. విద్యుత్ వినియోగదారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఈ తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు..

ఫీడర్ మరమ్మతుల కారణంగా హఫీజ్‌పేట్‌లోని 11కేవీ విశ్వాంబర ఫీడర్ పరిధిలోని శిల్పా ఎవెన్యూలో మధ్యాహ్నం 12 నుండి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్‌ను నిలిపివేయనున్నట్లు ఎలక్ట్రికల్ ఏఈ ఇంద్రసేనారెడ్డి తెలిపారు.

కేపీహెచ్‌బీ కాలనీలో..

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 25: కూకట్‌పల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో విద్యుత్ లైన్ మరమ్మతు పనుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈడీ ప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అడ్డగుట్టా రోడ్డు నంబర్ 1 నుంచి 3 వరకు, మధ్యాహ్నం 1.30 గంటల నుంచి 3 గంటల వరకు శాతవాహనగర్ కాలనీ, జన్మభూమి కాలనీ, శివమ్మ కాలనీ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు.విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

■కూకట్‌పల్లిలో.. కూకట్‌పల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో శనివారం ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సంగీత్‌నగర్, మెట్రో షాపింగ్ మాల్ పరిసర ప్రాంతాల్లో.. మధ్యాహ్నం 1.30నుంచి 3 గంటల వరకు వివేకనందనగర్, ఆర్‌కే స్టీట్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ చైతన్య తెలిపారు.

■ కూకట్‌పల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో విద్యుత్‌లైన్ మరమ్మతు పనుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈడీ ప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 11.30నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అడ్డగుట్టా రోడ్డు నంబర్ 1 నుంచి 3 వరకు, మధ్యాహ్నం 1.30 నుంచి 3 గంటల వరకు శాతవాహననగర్ కాలనీ, జన్మభూమి కాలనీ, శివమ్మకాలనీ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు.

కనకదుర్గ ఆలయంలో ప్రత్యేక పూజలు

బాలానగర్, అక్టోబర్ 25: ఫతేనగర్ జవహర్‌నగర్‌కాలనీలోని కనకదుర్గాదేవి, శీతలాదేవి, కాళికాదేవి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఆలయ పూజారి దోర్భలకాశీనాథ్ శర్మ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ వారి పర్యవేక్షణలో ఆశ్వయుజమాసం చివరి శుక్రవారం సందర్భంగా అమ్మవారికి కుంకుమార్చన, పసుపుబొట్టు కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కొండాపూర్, అక్టోబర్ 25: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. ఈస్ట్ గోదావరి జిల్లాకు చెందిన వీరబాబు (40) నగరానికి వలసొచ్చి.. మదీనాగూడలో కుటుంబంతో కలిసి ఉంటున్నాడు. స్థానికంగా వాచ్‌మన్‌గా పని చేస్తున్నాడు. శుక్రవారం ఉదయం చందానగర్ పీజేఆర్ ఎన్‌క్లేవ్ ఫుట్ ఓవర్ బ్రిడ్జి సమీపంలో వీరబాబును గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గాయపడిన అతడిని గాంధీ దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. అతడి భార్య సుబ్బలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

ప్రజా రక్షణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం: ఎమ్మెల్యే

క్యాంపు కార్యాలయంలో కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్ ముఖ్యనేతలతో సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు

ప్రశాంత్‌నగర్‌లో శ్మశానవాటిక స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 25:మహానగరంలో ప్రజల బాగోగులను పట్టించుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు కాలనీలు, బస్తీల్లో ప్రజలను కలుస్తూ..ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు. శుక్రవారం కూకట్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌ల నాయకత్వంలో హైదరాబాద్ నగరం విశ్వనగరంగా అభివృద్ధి సాధించిందని, పేదలందరికీ సంక్షేమ పథకాలు అందాయన్నారు. బీఆర్ఎస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి ప్రజలు మర్చిపోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలైందని, నేటికీ ప్రజల కష్టాలను పట్టించుకునే వారే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై ఫిర్యాదులు చేస్తున్నా...వాటి పరిష్కారానికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేని పరిస్థితిలో జీహెచ్ఎంసీ, జలమండలి విభాగాలు చేరడం బాధాకరమన్నారు. అలవికాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ప్రజలు విసిగెత్తిపోయారన్నారని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. భవిష్యత్‌లో జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆదరించడం ఖాయమన్నారు. బీఆర్ఎస్ పార్టీ నేతలు క్షేత్రస్థాయిలో తిరగాలని, కాలనీలు, బస్తీల ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు, పార్టీ ప్రధాన కార్యదర్శి రాజేశ్‌రాయ్, మాజీ అధ్యక్షుడు మందలపు సాయిబాబా చౌదరి, బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరిస్తా...

కేపీహెచ్‌బీ కాలనీ 7వ ఫేజ్‌లో ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం కాలనీలోని పెద్దమ్మతల్లి దేవాలయం, బ్రాహ్మణ అపరకర్మల భవనం, దోబీఘాట్‌లను ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. అలాగే డివిజన్ పరిధిలో పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. కార్యక్రమంలో డీఈ శ్రీదేవి, ఏఈ సాయిప్రసాద్, డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మాజీ కార్పొరేటర్ కాండూరి నరేంద్రాచార్య, దోబీఘాట్ నిర్వాహకులు, బ్రాహ్మణ సంఘం నేతలు, బీఆర్ఎస్ పార్టీ నేతలు ఉన్నారు.

శ్మశానవాటిక కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

కూకట్‌పల్లి ప్రశాంత్‌నగర్‌లో శ్మశానవాటిక స్థలాన్ని కబ్జా చేస్తున్న వారిపై.. రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం కూకట్‌పల్లి ప్రశాంత్‌నగర్‌లోని పాత కోర్టు భవనం ఎదురుగా ఉన్నా శ్మశానవాటిక స్థలాన్ని బస్తీ వాసుల ఫిర్యాదు మేరకు ఎమ్మెల్యే కృష్ణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... కూకట్‌పల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 200లో సుమారు ఐదు ఎకరాల స్థలాన్ని శ్మశానవాటిక కోసం కేటాయించడం జరిగిందని, దీనికి సంబంధించిన రెవెన్యూ రికార్డులు కూడా ఉన్నాయన్నారు. కబ్జాదారులు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. జీహెచ్ఎంసీ, రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి... పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని, కబ్జాదారులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఈఈ గోవర్ధన్, స్థానిక నేతలు ఉన్నారు.

సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి



ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు సమస్యలపై వినతిపత్రాన్ని అందజేస్తున్న కుత్బుల్లాపూర్ వాసులు

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 25 : ప్రజా సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించేలా అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆదేశించారు. శుక్రవారం దండముడిలోని క్యాంపు కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన సంక్షేమ సంఘాల ప్రతినిధులు, సామాన్య ప్రజలు ఎమ్మెల్యే వివేకానంద్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వారి సమస్యలను వివరించారు. సంబంధిత శాఖల అధికారులతో ఫోన్ లైన్లో మాట్లాడి సమస్యలపై దృష్టి సారించి, సత్వరమే పరిష్కారం చూపాలని సూచించారు.

కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 25 : కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో శుక్రవారం కూరగాయల ధరలు (కేజీ–రూపాయలు) కింది విధంగా ఉన్నాయి. టమాట 35, వంకాయ 40, బెండకాయ 65, పచ్చిమిర్చి 35, బజ్జి మిర్చి 65, కాకరకాయ 38.

PUBLIC NOTICE

This is to inform the general public that **Chada Ramya and Chada Hari Krishna** are owners of Plot No. 23, land admeasuring 433 sq.yds., in survey no. 88 part, 89 part, 92 part, 93 part situated at Madhava Hills , Kondapur Village, Serilingampally Mandal, Ranga Reddy District who acquired the same vide Registered sale deed no. 21784/2019 and 21785/2019 both dated 19-12-2019. The original link document Registered Sale Deed No. 1305/1998 dated 24-2-1998 is lost.

Whosoever has found the above mentioned original document and whoever has got any claims or rights over the above mentioned property. Please contact **J.Sivanesan,** Advocate, **Contact No. 9393099915** within 10 days from date of publication of this notice



డివైడర్ నిర్మాణ పనుల పరిశీలన

వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని వివేకానందనగర్‌లో రూ.1.50కోట్లతో నిర్మిస్తున్న సెంట్రల్ డివైడర్, సిమెంటు రోడ్డు పనులను కార్పొరేటర్ మాధవరం రోజాదేవిరంగారావు శుక్రవారం పరిశీలించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. డివైడర్ వల్ల పాదచారుల రక్షణతో పాటు ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఏఈ శ్రావణి, రంగారావు, వెంకటేశ్వర్‌రావు, పురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

– మియాపూర్, అక్టోబర్ 25

ఆలయ నిర్మాణం ప్రారంభం

ఆల్విన్‌కాలనీ డివిజన్ పీజేఆర్‌నగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణ పనులను కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలయ నిర్మాణం విషయంలో తనవంతు తోడ్పాటునందిస్తానన్నారు. ఏండ్ల తరబడి పూజలందకుంటున్న పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో రవి, శ్రీనివాస్, మున్నా, వాసు, మహేశ్, నాగయ్య, సౌందర్య, నాగేశ్వర్‌రావు, మహేశ్, నగేశ్, మధు, కృష్ణ, తిరుపతి, శ్రీను పాల్గొన్నారు.

– మియాపూర్, అక్టోబర్ 25

మాదాపూర్‌లోని చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో రాక్స్ పరిరక్షణ సొసైటీ ఆధ్వర్యంలో 'జియోడైవర్సిటీ' పేరిట ఏర్పాటు చేసిన చిత్ర ప్రదర్శనను శుక్రవారం హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ముఖ్య అతిథిగా హాజరై జీఎస్ఐ డైరెక్టర్ రవికుమార్ ఉండవల్లితో కలిసి ప్రారంభించారు. అనంతరం ప్రదర్శనలో ఉంచిన చిత్రాలను తిలకించారు. ప్రకృతిలో సహజ సిద్ధంగా ఏర్పడిన రాక్స్‌ను కాపాడడంలో రాక్స్ పరిరక్షణ సొసైటీ సేవలను ఆయన అభినందించారు. – కొండాపూర్, అక్టోబర్ 25

డీ.పోచంపల్లిలోని ప్రభుత్వ స్థలంలో వెలిసిన అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్న దృశ్యం

డీ పోచంపల్లిలో అక్రమ నిర్మాణాల కూల్చివేత

దుండిగల్, అక్టోబర్25 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గండిమైసమ్మ–దుండిగల్ మండలం పరిధిలోని డి.పోచంపల్లిలోని సర్వే నంబర్ 120 ప్రభుత్వ స్థలంలో వెలిసిన అక్రమ నిర్మాణాలను శుక్రవారం రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. ఈనెల 22న 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో 'ప్రభుత్వ భూములకు రక్షణ కరువు' అనే శీర్షికపై వచ్చిన కథనానికి రెవెన్యూ అధికారుల నుంచి స్పందన వచ్చింది. ఎట్టకేలకు శుక్రవారం రెవెన్యూ అధికారులు ప్రభుత్వ స్థలంలో వెలిసిన అక్రమ నిర్మాణాలు కూల్చివేశారు.

నిర్మాణ పనులు నాణ్యతతో పూర్తి చేయాలి

డివైడర్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న పీఏసీ చైర్మన్ గాంధీ

మియాపూర్, అక్టోబర్ 25: పాదచారుల భద్రతతో పాటు ప్రమాదాల నివారణకు డివైడర్లు దోహదపడుతాయని పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ అన్నారు. నిర్మాణ పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. వివేకానందనగర్ డివిజన్‌లో వివేకానందనగర్ కమాన్ నుంచి రూ.కోటి అంచనాతో నిర్మిస్తున్న డివైడర్ నిర్మాణ పనులను గురువారం అర్ధరాత్రి గాంధీ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నో ఏండ్లుగా వీటి నిర్మాణం విషయంలో ప్రజల నుంచి వచ్చిన వినతుల మేరకు పనులను ప్రారంభించామన్నారు. చిన్న రహదారిపై తరచూ ట్రాఫిక్ జామ్, ప్రమాదాలు చోటు చేసుకుంటున్నందున శాశ్వత పరిష్కారంగా డివైడర్ల నిర్మాణాన్ని చేపడుతున్నట్లు గాంధీ తెలిపారు. త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని కోరారు. కార్యక్రమంలో గురువారెడ్డి, పురేందర్‌రెడ్డి , ప్రసాద్, మాధవ్, నిఖిల్ ఉన్నారు.

– శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పలువురికి అత్యవసర వైద్య సేవల నిమిత్తం సీఎం సహాయనిధి పథకం ద్వారా మంజూరైన రూ.1.20 లక్షల ఆర్థిక సాయం చెక్కులను పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ శుక్రవారం తన నివాసంలో బాధిత కుటుంబాలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్, సంజీవరెడ్డి, రాజేందర్, ఇబ్రహీం, సాంబయ్య, ప్రభాకర్, శ్రీధర్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, మనోజ్, వెంకటేశ్వర్‌రెడ్డి, దేవా, హరి, రాంబాబు, బాలరాజు,యాదగిరి పాల్గొన్నారు.

– మాదాపూర్ డివిజన్ గోకుల్ ప్లాట్స్ కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారంతో పాటు చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై కాలనీ వాసులు పీఏసీ చైర్మన్ అరెకపూడిగాంధీని శుక్రవారం ఆయన నివాసంలో కలిసి విన్నవించారు. కార్యక్రమంలో పార్టీ నేతలు , కాలనీ వాసులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

దుండిగల్, అక్టోబర్ 25: సీఎం సహాయనిధి పథకాన్ని అర్హులైన ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత, దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, శంభీపూర్‌లోని ఆయన కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు మంజూరు చేయించిన రూ.13లక్షల 14వేల విలువచేసే 34 సీఎం సహాయనిధి చెక్కులను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆపదలో ఉండి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, కొలుకుల జగన్, మాజీ కార్పొరేటర్ సురేశ్‌రెడ్డి, కౌన్సిలర్లు సాయియాదవ్, భరత్‌కుమార్, విష్ణువర్ధన్‌రెడ్డి,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను అందజేస్తున్న కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ తదితరులు

రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన తప్పనిసరి

డాక్టర్ కండ్రా ప్రశాంత్‌రెడ్డి

కొండాపూర్, అక్టోబర్ 25: రొమ్ము క్యాన్సర్‌పై మహిళల్లో తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని రేడియాలజిస్ట్, మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ డాక్టర్ కండ్రా ప్రశాంత్‌రెడ్డి అన్నారు. రొమ్ము క్యాన్సర్ చికిత్సలో సర్జరీ, కీమోథెరపీ, హార్మోన్ థెరపీలతో పాటు రేడియేషన్ చికిత్స (రేడియోథెరపీ) ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు. అధిక శక్తి ఫోటాన్‌లను(ఎక్స్ కిరణాలు), ఎలక్ట్రాన్‌లను ఉపయోగించి ఈ పద్ధతిలో క్యాన్సర్ కణాలను నాశనం చేస్తారని, రోగి యొక్క నిర్దిష్ట రకం క్యాన్సర్ కణాలను కచ్చితత్వంతో గుర్తించి నాశనం చేయడంలో రేడియోథెరపీ అద్భుత పనితీరు కనబర్చి వ్యాధిని నయం చేస్తుందన్నారు. వ్యాధి ప్రమాద తీవ్రత అధికంగా ఉంటే రేడియోథెరపీ మాస్టెక్టమీ (రొమ్మును పూర్తిగా తొలగించడం) జరుగుతుందన్నారు. బ్రెస్ట్ –కన్సర్వింగ్ సర్జరీ (బీసీఎస్)ని ఉపయోగించి వ్యాధిని ప్రారంభ దశలో గుర్తిస్తే చికిత్స చేసేందుకు వీలుంటుందన్నారు. రేడియోథెరపీలో మూడు రకాల పద్ధతులు అందుబాటులో ఉన్నాయని, 3డీ కన్ఫార్మల్ రేడియేషన్ థెరపీ (3డీ సీఆర్‌టీ), వాల్యూమెట్రిక్ మాడ్యులేటెడ్ ఆర్క్ థెరపీ (వీఎంఏటీ), ప్రోటాన్ థెరపీలున్నాయని తెలిపారు. వీటి ద్వారా ఎదురయ్యే సైడ్ ఎఫెక్ట్స్ రేడియోథెరపీ చికిత్స పూర్తయిన వెంటనే తగ్గిపోతాయని వివరించారు.

ప్రణాళికా బద్ధంగా డివిజన్ అభివృద్ధి

గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

గౌలిదొడ్డిలో సీసీరోడ్డు పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

శేరిలింగంపల్లి, అక్టోబర్ 25: డివిజన్‌లో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతూ ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నానని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డి గ్రామంలో నూతనంగా రూ.49.55 లక్షల వ్యయంతో చేపడుతున్న నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా అంతర్గత రహదారుల నిర్మాణం, విద్యుత్, మంచినీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ లాంటి ప్రధాన వసతులను కల్పించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నాన్నారు. కార్యక్రమంలో నాయకులు భిక్షపతి, ప్రసాద్, సునీల్, శ్రీను, రాజు, గోవింద్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

'ఐరిస్ ఫ్లోరెట్స్ వరల్డ్'ను సందర్శించిన చిద్రుపానంద స్వామి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం సర్కిల్, సూరారం డివిజన్ పరిధి, సూరారంలోని ఐరిస్ ఫ్లోరెట్స్ వరల్డ్ పాఠశాలను శుక్రవారం చిద్రుపానంద స్వామి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు విద్య బోధనలో ఎదుర్కొనే సమస్యలను ఏ విధంగా అధిగమించి విద్యార్థులకు ఉన్నతమైన విద్యను ఎలా అందించాలో తెలియజేశారు. విద్యార్థులకు విద్యపై ఏ విధంగా ఆసక్తిని ప్రేరేపించాలో ఉపాధ్యాయులకు వివరించారు. అనంతరం చిద్రుపానంద స్వామిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శిరీష్ తుర్లపాటి, రాధిక, ప్రధానోపాధ్యాయురాలు డా.తులసి కుమారి నంద, ఆపరేషన్ హెడ్ శ్రీనివాస్,ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు. –దుండిగల్, అక్టోబర్ 25

'నిజాంపేట్ గృహకల్ప'కు బస్సు సౌకర్యం కల్పించండి

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, రాజీవ్ గృహకల్ప సముదాయానికి ఆర్‌టీసీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని కాలనీవాసులు శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి, సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డిలను కలిసి వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాలనీ ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు బస్సుసౌకర్యం లేదన్నారు. దీంతో సానుకూలంగా స్పందించిన నేతలు సంబంధిత బస్సు డిపో మేనేజర్‌తో ఫోన్‌లో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని సూచించారు. అనంతరం కాలనీవాసులు కూకట్‌పల్లి బస్‌డిపో మేనేజర్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు. కూకట్‌పల్లి డిపో మేనేజర్ హరి సైతం సానుకూలంగా స్పందించి పై అధికారులతో మాట్లాడి బస్సు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు ఆర్‌జీకే వాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,రాష్ట్ర సేవాలాల్ సేవ ప్రధాన కార్యదర్శి రామచంద్రనాయక్,33వ డివిజన్ అధ్యక్షులు సరళ లక్ష్మణ్,31వ డివిజన్ అధ్యక్షులు పితాని శ్రీనివాసులు,31వ డివిజన్ మహిళా అధ్యక్షురాలు సరితా రెడ్డి,సుమతి,సుధారాణి తదితరులు పాల్గొన్నారు. – దుండిగల్, అక్టోబర్ 25

ఏఐఎస్‌టీఏ టోర్నమెంట్‌లో టెన్నిస్ 45 ప్లస్ విభాగంలో..

డబుల్స్ విన్నర్‌గా కేవీఎన్ మూర్తి, వాయిడ్ జోడీ

సింగిల్స్ రన్నరప్‌గా కేవీఎన్ మూర్తి

ఏఐఎస్‌టీఏ టోర్నమెంట్‌లో టెన్నిస్ (45 ప్లస్ విభాగం)డబుల్స్ పోటీలలో విజేతలుగా నిలిచిన కేవీఎన్ మూర్తి, ఎండీ వాయిడ్‌ల జోడీ

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 25: ఆల్ ఇండియా సీనియర్ టెన్నిస్ అసోసియేషన్ విజయవాడ టోర్నమెంట్–2024లో డబుల్స్ 45 ప్లస్ విభాగంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన కొత్వాల వెంకట నారాయణ మూర్తి (కేపీహెచ్‌బీ కాలనీ), ఎండీ వాయిడ్‌ల జోడీ టోర్నమెంట్ విజేతలుగా నిలిచారు. విజయవాడలో ఈనెల